క్లుప్తంగా

పాలకొల్లు ఎంఈఓ-1గా వీరాస్వామి


గుమ్మళ్ల వీరాస్వామి

పాలకొల్లు అర్బన్: మండల విద్యాశాఖాధికారి-1 గా గుమ్మళ్ల వీరాస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, నరసాపురంలో ఆయన ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఎంఈఓ-1గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. వీరాస్వామిని పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, సీఆర్‌పీలు అభినందించారు.

మొగల్తూరులో భారీ వర్షం


మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్లో నిలిచిన వర్షపు నీరు

మొగల్తూరు: గత రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయ్యాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం వేకువజాము వరకూ సుమారు 16.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్, మసీద్ సెంటర్, స్టేషన్‌రోడ్డు, పెద్దగొల్లపాలెం రొడ్డుతో మండలంలోని పలు పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం


ములపర్రులో మహిళలకు విత్తనాలు అందిస్తున్న అధికారులు

పెనుగొండ: ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం పొందడంతో పాటు, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా కో ఆర్డినేటర్ అరుణకుమారి అన్నారు. గురువారం జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ములపర్రులో రైతులకు, మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగించారు. ఇళ్ల వద్ద కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతి పంటలను పండించుకొని తినడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చునన్నారు. కిచెన్ గార్డెన్ సామూహికంగా ప్యాకింగ్ చేయడం వివరించారు. అనంతరం మహిళలకు కూరగాయల విత్తనాలను అందించారు. కార్యక్రమంలో న్యాచురల్ ఫార్మింగ్ అసోషియేషట్ కృపావతి, మండల ఇన్‌చార్జి ఆదినారాయణ, ఉప్పలపాటి శ్రీదేవి, సురేష్, తులసీ, రామ, రవి, గిరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

భజరంగ్‌దళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చంటి


ముత్యాల చంటి

యలమంచిలి: భజరంగ్‌దళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని బాడవ గ్రామానికి చెందిన ముత్యాల చంటి నియమితులయ్యారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రాంత సమావేశాల్లో భజరంగ్‌దళ్ అఖిల భారత కార్యదర్శి అలోక్‌కుమార్ జిల్లా ఉపాధ్యక్షునిగా చంటిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా చంటిని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు తనికెళ్ల సత్య రవికుమార్, శ్రీనివాస రెడ్డి, కస్తూరి, అఖిల్, తొట్టెంపూడి సునీత దేవి, శిరంగు నాయుడు, సుబ్బరాజు తదితరులు అభినందించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

పాలకోడేరు: అంటువ్యాధులు, జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అడిషనల్ డీఎంహెచ్ఓ భానునాయక్ అన్నారు. కుముదువల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపస్ గురువారం ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ లెప్రసీ వ్యాధి రోగులను గుర్తించేలా సర్వే పూర్తి స్థాయిలో చేయాలన్నారు. టీబీ రోగులను గుర్తించడమే కాకుండా వారికి ప్రభుత్వం అందిస్తోన్న మందులను సక్రమంగా వాడించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ నిరంజని, సూపర్‌వైజర్లు అయ్యప్ప శ్రీనివాస్, నాగమణి, మహాలక్ష్మి, ఏఎస్ఎం హేమలత, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పాలకోడేరు: పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డీఎంహెచ్ఓ మహేశ్వరరావు అన్నారు. గురువారం పాలకోడేరు పీహెచ్‌సీతో ఎలిమెంటరీ పాఠశాలను, అంగన్‌వాడీలను ఆయన పరిశీలించారు. వసతులు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ డాక్టర్ సీహెచ్ రంగం నాయుడు, సీహెచ్ సత్యనారాయణ, పీహెచ్ ఎస్ కుమారి పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’తో పేదలకు భరోసా


కవిటంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు


కొడమంచిలిలో జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


కొంతేరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్


లంకలకోడేరులో వివాహ ధ్రువీకరణ పత్రం అందిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



యర్రంశెట్టివారిపాలెంలో ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ


ముత్యాలపల్లిలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాపూజీ

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: ×జగనన్న సురక్ష౹ కార్యక్రమం ప్రతీపేద కుటుంబం సంక్షేమానికి భరోసా అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కవిటం, పండితవిల్లూరు గ్రామాల్లో గురువారం ×జగనన్న సురక్ష౹ గ్రామసభలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని మిద్దేవారిపాలెంలో ఇటీవల దళిత కుటుంబాన్ని వెలివేసిన సంఘటనలో ఇరువర్గాలతో మాట్లాడి సామరస్యంగా సమస్య పరిష్కరించాల్సింది పోయి కేసులు ఎత్తివేయాలని పోలీసుఉన్నతాధికారులను ఒత్తిడి చేయడం సబబు కాదని పితానిని శ్రీరంగనాథరాజు పరోక్షంగా విమర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల సత్య నారాయణరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కర రావు పాల్గొన్నారు.

కులాలను రెచ్చగొడుతున్నారు

పెనుగొండ: కులాలను రెచ్చగొట్టి దశాబ్దాలుగా ఆచంటలో నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. గురువారం ఆచంట మండలం కొడమంచిలి, పెనుగొండ మండలం సిద్ధాంతం, దొంగరావిపాలెంల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొని ధృవీకరణ పత్రాలు అందించారు. కుల సంఘాలతో రాజకీయం చేస్తున్నారన్నారు. నేటికీ ఆయా సంఘాలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. కనీసం ముందుకు వచ్చే పరిస్థితి లేకుండా వారిని అణగదొక్కుతున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్‌లు చింతపల్లి గనిరాజు, కోన రామలింగేశ్వరరావు, ఎంపీటీసీలు యల్లమెల్లి బేబీ రాజేష్, చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, మండల కన్వీనర్లు న ల్లిమిల్లి బాబిరెడ్డి, సాక సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, కొండేటి రమేష్, టీఎస్‌డీ చంద్రశేఖర్, ఏఎంసీ డైరక్టర్లు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సుతాపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: జగనన్న ప్రభుత్వంలో లబ్ధిదారులు అధికారుల వెంట ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం మండలంలోని ఎస్ ఇల్లిందలపర్రు, మల్లిపూడి గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్ వనుం సూర్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గోపాలరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా రంగనాథరాజు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమాలలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు), జడ్పీటీసీ కర్రి గౌరీసుభాషిణి, వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ కర్రి వేణుబాబు, కొవ్వూరి సూర్యభాస్కరరెడ్డి, గుడిమెట్ల బాలగంగాధరరెడ్డి, దండు రామరాజు, నల్లమిల్లి గోపి, గుడిమెట్ల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: మండలంలోని కొమ్ముచిక్కాల గ్రామంలో గురువారం నిర్వహించిన ×జగనన్న సురక్ష౹ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రయవర్మ, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందడానికి ప్రభుత్వం జగనన్న సురక్ష పథకంలో అందిస్తున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అత్యవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు శివాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో కలెక్టర్ ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. ముందుగా సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులతో ధ్రువీకరణ పత్రాల పంపిణీ విషయమై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ల లోపు బాలబాలికలను రేషన్ కార్డుల్లో చేర్చడంతో వారికి వైద్య సేవలు అందించేలా ఆరోగ్యశ్రీ కార్డులో కూడా నమోదు చేయాలని సూచించారు. జగనన్నకు చెబుదాం సమస్యలను కూడా ప్రస్తుత గ్రామ సభలో రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించారు.అనంతరం ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మేలు చేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్సీ శ్రీనివాస్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, చిట్టూరి ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ చొప్పల రజని, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, ఉపసర్పంచ్ కూనపరాజు సత్యనారాయణరాజు, మాజీ ఎంపీటీసీ కర్ణి జోగయ్య, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వెలమగూడెం, వీవర్స్‌కాలనీలో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

యర్రంశెట్టివారి పాలెంలో..

నరసాపురం రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని నరసాపురం జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ అన్నారు. గురువారం నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం, రుస్తుంబాద గ్రామ సచివాయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, తహసీల్దార్ ఫాజిల్, వ్యవసాయశాఖ ఏడీ ఈదా అనిల్ కుమారి, సర్పంచ్ నాగముత్యమాంబ, దొంగ మురళీకృష్ణ, తెలగంశెట్టి వాసు, ఎంపీటీసీ సభ్యురాలు ఆకన శ్రీదేవి, యర్రంశెట్టి బాబులు, పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: జగనన్న సురక్ష కార్యాక్రమానికి మంచి స్పందన లభిస్తుందని జడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ తెలిపారు. గురువారం ముత్యాలపల్లి, శేరేపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాలపల్లిలో ఆదాయ ధ్రువపత్రాలు 368, కుల ధ్రువీకరణ పత్రాలు 330 అందివ్వగా, శేరేపాలెంలో కై లు రైతుల పత్రాలు 50, ఆధార్ కార్డులు 60, కుల ధ్రువీకరణ 248, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 250 అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొపనాతి పల్లయ్య, తనుకుల మునేశ్వరరావు, తహసీల్దార్ జి.అనితాకుమారి, ఎంపీడీఓ వి.బాబ్జిరాజు, ఏఈ ఫణీంద్ర, ఏవో రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

యలమంచిలి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. కొంతేరు గ్రామంలోని పులపర్తి వీరాస్వామి యూత్ క్లబ్ కళామందిరం ప్రాంగణంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ ఎంపీపీ రావూరి వెంకటరమణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రామకృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు వైఎస్సార్ సీపీ నాయకులు ఉచ్చుల స్టాలిన్, పోలుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. నారినమెరక గ్రామ సచివాలయం వద్ద నారినమెరక, వడ్డిలంక గ్రామాలకు చెందిన లబ్ధిదారులతో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ 858 మందికి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారినమెరక ఉప సర్పంచ్ వడ్డి శేఖర్‌బాబు, ఎంపీటీసీ ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ వైఎస్సార్ సీపీ నాయకులు ఆరుమిల్లి లక్ష్మణరావు, శీలం రామారావు, వలవల బాలాజీ పాల్గొన్నారు.

కేబినెట్ నిర్ణయం హర్షణీయం


లంకలకోడేరులో మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన 63.191.84 ఎకరాల్లో అసైన్డ్, లంక భూముల విషయంలో 66,111 మంది లబ్ధిదారులకు పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చీకటమిల్లి మంగరాజు అన్నారు. మండలంలోని లంకలకోడేరు గ్రామ కచేరి సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు సంక్షేమం అందించడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందు వరుసలో నిలిచారన్నారు. సీఆర్‌డీఏలో 47 వేల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పేదల పట్ల సీఎం జగన్‌కున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వలంటీర్లలో 60 శాతం మహిళలే ఉన్నారనే నిజం తెలుసుకోకుండా మాట్లాడుతున్న పవన్ కల్యాణ్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ఎంత దుష్ప్రచారం చేసినా 2024లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొందా మోహన్‌రావు, కాటిక సురేష్, కొడమంచిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ నాయకుల ఆత్మీయ సమావేశం

యలమంచిలి: స్థానిక పుంతల ముసలమ్మ కాపు కల్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ సీపీ యలమంచిలి మండల నాయకుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ నాయకులు హాజరుకావాలని కోరారు.

నేడు పూలపల్లిలో ఆక్వా రైతుల సదస్సు

పాలకొల్లు అర్బన్: మండలంలోని పూలపల్లిలో చందపర్రు రోడ్డులో ఉన్న కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆక్వా రైతులతో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నాసిరకం సీడ్ సరఫరాతో పాటు రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లభించకపోవడానికి రొయ్యల ఎగుమతుదారులు సిండికేట్ కావడం తదితర సమస్యలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

16న గోగులమ్మకు బోనాలు

నరసాపురం రూరల్: పట్టణంలోని రాయిపేటలోని గోగులమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రాయిపేట జక్కం వెంకట సుబ్బారావు వీధి నుంచి బోనాల ప్రసాదాలతో బయలుదేరి జక్కం వారి వీధి రామాలయంలో గోగులమ్మతల్లికి బోనాలు సమర్పిస్తారన్నారు. అమ్మవారిని కాయగూరలతో శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వశిష్ట వారధి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలి


చిత్తూరు జిల్లా మదనపల్లిలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: నరసాపురం వశిష్ట వారధి నిర్మాణానికి సంబంధించి టెండర్ పక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కర్‌ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కలిసి విన్నవించారు. గురువారం చిత్తూరుజిల్లా మదనపల్లి, తిరుపతి ప్రాంతాల్లో పలు కార్యక్రమాలకు విచ్చేసిన గడ్కరీని ఆయన కలిసి నరసాపురం ప్రాంత ప్రజలకు వశిష్ట బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను గురించి మరోసారి వివరించారు. ఇప్పటికే ఈ వారధికి సంబంధించి పశ్చిమగోదావరి జిల్లాలోని భూములు కోల్పోయిన రైతులకు పరిహారం నగదును వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామని, అయితే జాప్యం లేకుండా టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరితగతిన బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గడ్కరీని కోరానన్నారు. నరసాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు, కోర్టుకేసులను ఒక్కొక్కటిగా అధిగమిస్తున్నామని వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాని గడ్కరీకి విన్నవించినట్లు ప్రసాదరాజు తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు

యలమంచిలి: మండంలోని అడవిపాలెం పంచాయతీ పరిధిలోని ఒక వివాహిత (28) బుధవారం మధ్యాహ్నం నుంచి కనపడడం లేదని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ తెలిపారు. వివాహిత ఉదయం తన పుట్టింటికి వెళ్తానని భర్తను అడిగింది. వద్దని చెప్పి భర్త పనికి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాగా భర్తకు ఆమె కనిపించలేదు. దీంతో అత్తవారిల్లు, బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.

నేడు డీఎన్నార్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల లైబ్రరీ ఆవరణలో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, సెక్రటరి, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు గురువారం తెలిపారు. ఏలూరు ఆశ్రం హాస్పటల్స్ సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో కార్డియాలజీ, డెర్మటాలజీ, ఎండ్రోక్రీలాజీ, జనరల్ సర్జరి, జనరల్ మెడిసన్, కంటి సంబంధిత వ్యాధులు, కాటరాక్ట్ సర్జరీ, చెవి, ముక్కు, గొంతు , ఆర్థోపెటిక్, థైరాయిడ్ వంటి వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు.



గర్భిణిగా ఉంటూ సేవలు


వరదల్లో చిక్కుకున్న వారికి ఆహారం అందిస్తున్న రోఖ్యా

ప్రతి సంవత్సరం మా పెదలంక గ్రామానికి వరదలు వస్తున్నాయి. 2022 జులై నెలలో వరదలు వచ్చిన సమయంలో 9వ నెల గర్భిణిగా ఉన్నాను. అయినా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడంతో సంతోషంగా భావించి ఇంటింటికీ వెళ్లి ఆహారం, మందులు, కొవ్వొత్తులు అందజేశాను. వరదల సమయంలో ప్రజలకు సేవ చేయడం జగనన్న దేవుడి రూపంలో మాకు కలిగించిన అదృష్టంగా భావిస్తున్నాను.

– గొల్లమందుల రోఖ్యా , వలంటీర్

ఇంటికే ఠంచన్‌గా పింఛన్


సుస్మితకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ పద్మశ్రీ

గత తొమ్మిదేళ్లుగా వికలాంగ పింఛన్ అందుకుంటున్నాను. గతంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద లేదా ఇతర ప్రాంతాల్లో పింఛన్ ఇచ్చేవారు. అక్కడ పింఛన్ కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. మున్సిపల్ ఉద్యోగులు ఒక్కోసారి నా అవస్థ చూసి ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. కానీ జగనన్న సీఎం అయ్యాక ప్రతి నెలా 1నే వలంటీర్ మిద్దే పద్మశ్రీ మా ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తుంది. అంతేకాదు ఏవైనా సర్టిఫికెట్లు అవసరం పడినప్పుడు ఆమె సచివాలయానికి వెళ్లి అప్లై చేసి నాకు అందిస్తుంది.

– నారిన దుర్గా సుస్మిత, దివ్యాంగురాలు, 15వ వార్డు